# కపిలగోవు

హిందూ ధర్మశాస్త్ర ప్రకారం గోవులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. దుస్వప్నాలు వచ్చినప్పుడు గోనామ సంకీర్తన చేస్తే దుస్వప్నాల దుష్ఫలితాలు తొలగిపోతాయి. ఎర్రనివి, నల్లనివి బూడిద రంగు కలవి అయిన గోవులను దానము చేసిన మానవుడు క్రమక్రమంగా సూర్యుడు, ఇంద్రుడు, అగ్ని వాయువు అనే దేవతల లోకాలు అందుకొని శాశ్వత సౌఖ్యాలు





అనుభవిస్తున్నాడు.

ఆవుకన్నా పరమ పవిత్రమైనది ఈ పృథ్వీలో వేరొకటి కానరాదు. నేయి, పాలు మొదలయిన హవిస్సులకు ఉత్పత్తిస్థానం గోవేకదా! అలాంటి గోవులు ఒకప్పుడు పాలను రగవలె తెల్లగా వుండేవి.

దేవతలు ఒకప్పుడు ఆకలిబాధను తట్టుకోలేక బ్రహ్మదేవుని దర్శించి, తమ బాధలు ఆయనకు చెప్పుకున్నారు. బ్రహ్మదేవుడు వివిధ మనోజ్ఞపాత్రలలో వారందరికీ అమృతాన్ని పంచాడు. ఆ తరుణంలో ఆ అమృత పరిమళం వల్ల 'కామధేనువు' ఉదయించింది. అటు తరువాత దానికి బహువత్స సంతతి జన్మించింది. కామధేనువు సంతతి ఒకరోజు తల్లిపాలు త్రాగి హిమగిరి చరియపై యధేచ్ఛగా సంచరించసాగాయి. ఆ సమయంలో వాటి నోళ్ళలోని నురగలు గాలికి ఎగిరి అక్కడే తపస్సు చేసుకుంటున్న ఈశ్వరుడి జటాజూటంపై పడినవి. ఉగ్రుడైన ఈశ్వరుడు తన మూడవ కన్ను తెరిచాడు. ఆ కంటి పెనుమంటల వేడిమివల్ల గోవత్సాలన్నీ కమిలి నల్లగా తయారైనవి. ఆ విచిత్ర పరిణామాన్ని చూచి దేవతలంతా దిగ్భ్రాంతి చెందారు. గోవత్సలు బాగా బెదిరి చెల్లా చెదరైపోయి, ''అంబా'' అని అరవసాగాయి.

బ్రహ్మదేవుడు ఆ కల్లోలాన్ని గమనించాడు. వెంటనే ఈశ్వరుడి దగ్గరకు వచ్చి సాష్టాంగ ప్రమాణం చేసాడు.

''పరమేశ్వరా! గోవులకు కొంచెమైన ఎంగిలి దోషంలేదు. అందువల్ల నీవు అమృతాభిషిక్తుడవయ్యావు. గోవులు ఎల్లప్పుడు క్షీరాన్నిస్తాయి. కాబట్టి వాటి నోళ్ళ నుండి వెలువడిన పాల నురుగులైనా పరమ పవిత్రములే. కాబట్టి ఆగ్రహాన్ని నిగ్రహించుకొని వాటియెడల కరుణ చూపుము'' అని చెప్పి మహోన్నతమైన

ఇందిరా రమణ

వృషభాన్ని ఒకదాన్ని ఈశ్వరునికి కానుకగా సమర్పించాడు.

బ్రహ్మదేవుని మాటలకు ఈశ్వరుడు ఎంత గానో సంతసించాడు. బ్రహ్మయిచ్చిన వృషభాన్ని తన వాహనంగాను, పతాక చిహ్నంగాను స్వీకరించి బ్రహ్మదేవుని సంతోషపరిచాడు.

ఈశ్వరుడు గోవులన్నింటికి లోకంలో సర్వత్రా యథేచ్ఛగా సంచారము చేసే అధికారాన్ని

### కారణం

పెళ్ళికొడుకు అలా కాళ్ళు ఎత్తి, ఎత్తి నడుస్తున్నాడు. ఏమైనా జబ్బా?— అడిగాడు ఒకాయన.

అబ్బే! లేదండి. వాళ్ళ ఏరియా అంతా బురదగా ఉంటుంది. అక్కడ అలా నడిచే అలవాటుంది గదా! ఎక్కడికొచ్చినా ఆ అలవాటు పోవడం లేదు— చెప్పాడు ఆ పెద్ద మనిషి.



### టెంప రేచర్

ఆ సుబ్బారావు టెంప రేచర్ ఎలా ఉంది?— అడిగాడు డాక్టరు.

కొంచెం తేడాగా ఉంది సార్— చెప్పాడు కాంపౌండర్.

తేడానా? అంటే —అడిగాడు డాక్టరు.

ఆ! ఏం లేదు! నేను చూస్తే నిల్, మన రోజీ చూస్తే ఫుల్ నవ్వుతూ చెప్పాడు కాంపౌండర్.

—జె.ఎల్. నరసింహం

ప్రసాదించాడు. గోవులన్నిటికన్నా కపిలలకు పరమ శ్రేష్టత్వం చేకూరేలాగ వరం ప్రసాదించాడు.

అందువల్లనే కపిల దానము గోదానాలన్నింటికన్నా పరమ శ్రేష్టమైనదని చెపుతారు. ఈ కపిలాఖ్యానం మిక్కిలి భక్తి శ్రద్ధలతో చదివినా, విన్నకూడా కలిదోషం నిశ్శేషంగా నశిస్తుందని చెపుతారు. ఎడతెగని సౌఖ్య సంపత్తి లభిస్తుందని చెపుతారు. ●

# అద్భుత ప్రపంచం

## అరుదైన అభిరుచి

బాల్యంలో యాదృఛికంగా జరిగిన సంఘటనలు కొందరి జీవితాల్లో బలమైన మార్పులు తీసుకొస్తాయి. జాన్‌వెస్ట్ జీవితం కూడా అలాంటిదే.

సముద్రతీరంలో పెరిగి పెద్ద వాడైన జాన్, పదముడో ఏట అతని స్కూల్‌కి ప్రాంతీయ రేడియో వారు పిల్లల కార్యక్రమం రికార్డ్ చెయ్యడానికి వచ్చారు. పిల్లల్ని వరసగా వారి వారి హాబీస్ ఏమిటని అడుగుతూ, జాన్‌ని కూడా అడిగారు. జాన్ "నాకు సముద్రం అంటే యిష్టం. ఎన్ని గంటలేనా సముద్రంలో గడుపుతాను. అంతకన్నా సముద్రంలో వుండే పాములు,



చేపలు అంటే యిష్టం." అన్నాడు.

సీ స్నేక్స్ అని జాన్ అన్నా, అవేమిటో అతనికి తెలిసుంటాయని రేడియో వాళ్ళు నమ్మలేదు. అతన్ని మరింత వివరంగా ఆ విషయం మీద ప్రశ్నించారు. బదులుగా జాన్ వాళ్ళని యింటికి తీసుకెళ్ళాడు.

జాన్ తన గదిలోనే గ్లాస్ బాక్స్‌లో జాగ్రత్తగా పెంచుతున్న ఎనిమిది సముద్ర సర్పాల్ని చూపించాడు. రేడియో వాళ్ళు ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత జాన్ గురించి, అతను పెంచుతున్న పాముల గురించి ఎంతో ప్రచారం లభించటమే కాక, జాన్‌ని ఆ తర్వాత రేడియో వాళ్ళు వదల్లేదు.

అలా జాన్‌లో ఉద్భవించిన ఆసక్తి అతనికి ఇరవై ఏళ్ళు వచ్చేటప్పటికి సముద్ర జీవుల స్పెషలిస్ట్‌ని చేసింది. తరోంగా జ్యూలో అధికారిగా పనిచేస్తున్న జాన్, ఇప్పుడు ఆ పార్క్‌లోని సకల జలచరాలకి ఇన్‌ఛార్జ్.

భయంకరమై షార్క్స్(Shorks)వున్న తటాకాన్ని పర్యవేక్షిస్తుండగా కాలుజారి షార్క్స్ మధ్యలో పడి అదృష్టవశాత్తు బతికాడు.

షార్క్స్ కన్నా భయంకరమైన పిరనాస్(Piranhass) వున్న ఎక్వేరియమ్‌లో వున్న కలుషితమైన మొక్కల్ని తొలగిస్తూ మరోసారి బారి నుంచి తప్పించుకున్నాడు. అరనిముషంలో మనిషి రెండు కాళ్ళని, రెండు చేతుల్ని తినేసేంత భయంకరమైన జాలచరాలు పిరనాస్. ఎన్ని ప్రమాదాలు ఎదురైనా, ఎంతటి యిబ్బందులు తట్టుకోవాల్సి వచ్చినా జాన్‌కి భయంకర జలచరాలపట్ల అభిమానం పోవటంలేదు. 'అవి మనలాంటి ప్రాణులే...' అన్నది అతని ప్రేమపూరిత విశ్వాసం.

ఇప్పుడు అతనికి ఉద్యోగంకన్నా టి.వి సింగిల్స్ మీద విపరీతంగా ఆదాయం వస్తోంది. 'Sea Food' అమ్మే ప్రతి కంపెనీ, జాన్‌ని తమ టి.వి. ప్రచారానికి వాడుకుంటున్నారు. అభిరుచి అమితమైన సంపదని, తృప్తిని కూర్చటం అరుదైన విషయం. జాన్ కూడా అరుదైన వ్యక్తి.

— రావు